# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక


సంపుటి : 01 సంచిక : 371 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.17.05.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## అత్యాచారం చేసిన యువతికి కోర్టులో ప్రపోజ్ నిందితుడి శిక్ష రద్దు!



**న్యూ ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16**

సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. అత్యాచారం కేసులో సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. కేసు విచారణ లో భాగంగా కోర్టులోనే నిందితుడు బాధితురాలికి లవ్ ప్రపోజ్ చేయడంతో అతడికి శిక్షను రద్దు చేసింది. కోర్టు గదిలోనే ఒకరికొకరు పూలు ఇచ్చిపుచ్చుకోవాలని, నిందితుడు, బాధితురాలు వివాహం చేసుకోవాలని కోరింది. ఇక ఈ వివాహ వివరాలను తల్లిదండ్రులు నిర్ణయిస్తారని కోర్టు తీర్పునివ్వడం గమనార్హం.

## సుప్రీంకోర్టు V రాష్ట్రపతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు!



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16**

ప్రజాస్వామ్య భారతంలో ఎప్పుడూ లేని విధంగా తన అధికారాలకు సుప్రీంకోర్టు విధించిన పరిమితులపై వివరణ కోరుతూ రాష్ట్రపతి లేఖ రాశారు. ఈ లేఖ అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాల గురించి పక్కన పెడితే భారత ప్రజాస్వామ్యానికి పునాదుల్లాంటి రెండు వ్యవస్థల మధ్య ఏర్పడిన ఈ దూరం మాత్రం దేశానికి మంచిది కాదు. తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి సంప్రదాయాలను మరిచి రాజకీయాలు చేయాలనుకోవడంతోనే అసలు సమస్య ప్రారంభమయింది. కేంద్రంలో అధికారంలో లేని పార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్లు రాజ్యాంగాన్ని అతిక్రమిస్తున్నారు. అది ఇప్పుడు మరింత దిగజారింది. ప్రజాప్రభుత్వం చేసిన చట్టాలను గవర్నర్ ఆపేశారు. ఆపినంత కాలం ఆపి తర్వాత రాష్ట్రపతికి పంపి.. సమస్యను మరింత జఠిలం చేశారు. చివరికి ఈ అంశంపై సుప్రీంకోర్టు.. మూడు నెలల్లో గవర్నర్లు, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని తీర్పు చెప్పింది. రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు ఉ న్నాయి. సుప్రీంకోర్టుకు ఇలా గడువు నిర్ణయించే అధికారం లేదనేది ప్రధాన వాదన. రాష్ట్రపతి కూడా ఇదే అంశాన్ని వివరిస్తూ మొత్తం పధ్నాలుగు ప్రశ్నలతో సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. సుప్రీంకోర్టు ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో తెలియదు కానీ.. తన తీర్పును సవరించుకుంటే.. రాజ్యాంగాన్ని అతిక్రమించి తీర్పు ఇచ్చినట్లుగా అంగీకరించినట్లు అవుతుంది. సమర్థించుకుంటూ రాజ్యాంగ అధికారాలను రాష్ట్రపతికి వివరిస్తే.. సమస్య మరింత పీటముడి పడుతుంది. ఈ వివాదంపై రాజ్యాంగ నిపుణులు, రాజకీయ నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు. ఒక్క సారి ఇలాంటి వివాదం వస్తే పరిష్కరించడం అంత సులువు కాదు. పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంలో అతి పెద్ద సందేహం అలాగే ఉండిపోతుంది. అది డెమెక్రసీకి మంచిది కాదు. ఈ వివాదం త్వరగా సమసిపోవాలని కోరుకుందాం.

## కళామతల్లముద్దుబిడ్డ మహా నటీ సావిత్రి

### 1965 భారత్ పాక్ మధ్య రెండవ సారి యుద్ధం సమయంలో భారత్ దగ్గర మందుగుండు సామగ్రి అయిపోయింది.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16**

నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారు ప్రజలను విరాళాలు ఇవ్వమని దేశప్రజలనుఅభ్యర్థించాడు. సత్వరగా దేశం కోసం సావిత్రి డిల్లీ కీ వెళ్లి ప్రధాని శాస్త్రి ని కలిసి ఒంటి నిండా బంగారు నగలతో తనను తానుఎవరో పరిచయం చేసుకునీ తర్వాత తను వచ్చిన పని చెబుతూ తను ధరించిన ఆభరణములన్నింటిని తీసి శాస్త్రిగారి టేబుల్ మీద పెడుతూ, ఇవన్నీ ప్రధాని నిధికి నా వంతు చిన్న సహాయం అని అన్నది. తాళిబొట్టు తప్ప అన్నీ నిలువుదోపిడీ ఇచ్చిన ఆమె వంక అపూర్వ ఆనంద భరితుడై సంబ్రమాశ్చర్యాలతో చూస్తుండి పోయారు ప్రధాని శాస్త్రి తర్వాత తేరుకొని ఆనంద బాష్పాలకళ్ళతో బేటీ నువ్వు మహనీయురాలమ్మా. నీ దేశభక్తికి అభినందనలు అంటూ ఆమెతో కరచాలనం చేసి గౌరవంగా గుమ్మం వరకు వచ్చి సాగనంపారట ఆమెను. శాస్త్రి గారు మహా నటీ సావిత్రి అమర్ హై జై శ్రీరాం, జై హింద్, జై భారత్

## మీరిచ్చే మెజర్మెంట్ ఆర్డర్ కాపీని తీసుకునిరండి మి పై అధికారులను అడిగి ఆ కొలతల ప్రకారం పనులు చేస్తాం

### ఉపాధి హామీ కూలీల నిధులను గోల్మాల్ చేస్తున్న కౌటల మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ అధికారులు



**అసిఫాబాద్ జిల్లా నివాస్ న్యూస్**

మే 16 కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని (ఫీల్డ్) (అసిస్టెంట్లు) ఆడిండే ఆట పాడిందే పాట ఉపాధి హామీ కూలీలకు సక్రమంగా వారి అకౌంట్లో నిధులను జమ చేయరు కులిలు ఏమైనా ప్రశ్నిస్తే (100) కారణాలు చెప్తారు అధికారులు తప్పించుకోవడానికి కొలతల ప్రకారం పనులు చేసిన కూడా ఒక్కొక్క కూలీలకు (120) (150) రూపాయలను మాత్రమే కూలీల అకౌంట్లో డబ్బులను వేస్తున్నారు ఈ విషయాన్ని పై అ ధికారుల దృష్టికి కూలీల తమ గోడును చెప్పిన కూడా ఏ అధికారులు పట్టించుకోరు ఆఫీసులలో కుసోని ఎందుకు వీధిలు నిర్వహిస్తున్నారు మా కడుపులు కొట్టడానికా అనే ఆరోపణలు చాలా ఉన్నాయి (త్వరలో) ఈ (విషయాన్ని)(కూలీలు) (కొంతమంది)( హైదరాబాద్) (తెలంగాణ రాష్ట్ర) (పంచాయతీరాజ్) (ఆఫీసులో)


## తెలంగాణ రైతులకు అలర్ట్ఈనెల 23వ తర్వాత రైతు భరోసా



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16 తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు అలర్ట్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పై కీలక అప్డేట్ వచ్చింది. ఈనెల 23 తర్వాత రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో చాలావరకు రైతు భరోసా డబ్బుల పెండింగ్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే పెండింగ్ లో ఉన్న రైతు భరోసా సహాయాన్ని ఈనెల 23 తర్వాత జమ చేసేందుకు రంగం సిద్ధం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఇప్పటివరకు మూడున్నర ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇక ఈ నెల 23వ తేదీ తర్వాత నాలుగు ఎకరాలు, ఆపైన ఉన్నవారికి కూడా నగదు జమ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇక ఈ రైతుబంధు కింద రెండు విడతల్లో 6000 రూపాయల చొప్పున 12000 ఇస్తున్నారు.

## తిరుమలలో భారీ మోసం


### తిరుమలలో ఓ భారీ మోసం జరిగింది



**తిరుమల నివాస్ న్యూస్ మే 16**

శ్రీవారి దర్శన టిక్కెట్లు ఇస్తానని బెంగళూరుకు చెందిన ట్రావెల్ ఏజెంట్ భక్తులను బురిడీ కొట్టించాడు. 36 మంది భక్తుల దగ్గర నుంచి రూ.1.26 లక్షలు వసూలు చేసి.. నకిలీ టిక్కెట్లు ఇచ్చాడు. నకిలి టిక్కెట్లతో క్యూలైన్లలోకి వెళ్లిన భక్తులకు ఆలయ సిబ్బంది చెక్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తాము మోసపోయామని భావించిన భక్తులు సదరు ఏజెంట్పై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మరో ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో



**శ్రీహరికోట/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16**

ఈనెల 18న PSLV-C61 ప్రయోగించనున్న ISRO శ్రీహరికోటలోని షార్ నుంచి PSLV-C61 ప్రయోగం రీశాట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్న PSLV-C61 శనివారం ఉదయం 7:59 గంటలకు మిషన్ కౌంట్ డౌన్

## పిల్లలమర్రినీ సందర్శించిన ప్రపంచ సుందరీమణులు



**నివాస్. న్యూస్ ప్రతినిధి.**

మహబూబ్ నగర్ జిల్లాలోని పిల్లలమర్రినీ సందర్శించిన పలు దేశాల ప్రపంచ సుందరీమణులు, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి , శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి పర్ణికా రెడ్డి జి. మధుసూదన్ రెడ్డి , యెన్నం శ్రీనివాస్ రెడ్డి , కసిరెడ్డి నారాయణరెడ్డి వీర్లపల్లి శంకర్ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మరియు జిల్లా ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వివిధ రకాల స్టాల్లో ఏర్పాటు చేసిన చేతితో తయారు చేసిన వాటిని సందర్శించారు. అనంతరం పలు నృత్య ప్రదర్శనలు తిలకించారు. అనంతరం షీల్డ్ మరియు శాలువాతో అతిథులను సత్కరించారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ, ఏర్పాట్లు చేసిన వారికి మరియు పాల్గొన్న వారికి అందరికీ

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు హాజరు.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 16,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ యుగంలో విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు వేసవి సెలవులలో కూడా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాచారం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ టెక్నాలజి పరంగా విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యారంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు తమని తాము ఎప్పుడు అప్ డేట్ చేసుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులు అందరు ఒకేలా నేర్చుకోలేరు, వారికి ఎలా అవసరమో ఆవిధానాన్ని గ్రహించి విద్యనందించడమే ఉపాధ్యాయుల గొప్పతనమన్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఇన్ స్టాల్ చేసుకొని నేర్చుకోవాలని ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఎన్ని పద్ధతులలో శిక్షణ ఇవ్వగలరో అన్ని పద్ధతులు తెలుసుకొని విద్యార్థులకు అవసరమైన విధంగా భోధించాలన్నారు జిపిటియోప్ వినియోగించుకొని విద్యారంగాన్ని మరింత మెరుగుపరచాలని, అందుకనుగుణంగా ఈ టెక్నాలజి పై పట్టు సాధించాలన్నారు. టెక్నాలజి ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. టెక్నాలజి విషయంలో మనకంటే పిల్లలే ముందున్నారన్నారు. ఈయాప్ ద్వారా ప్యానెల్ ను ఎలా ఉపయోగించాలి, కంటెంట్ ను స్పష్టంగా ఎలా తెలియజేయాలి అనే అవగాహన పెంచుకోవాలన్నారు. మన పిల్లలకు ఉత్తమ ఫలితాలను ఇవ్వడం మనందరి బాధ్యత అని కలెక్టరు అన్నారు. విద్యార్థుల్లో చదవడం, వ్రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంచాలని ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల పఠనస్థాయిని పెంచాలన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులను వినియోగించుకొని, వీటి పై మీ అనుభవాలు, ఆలోచనలు, సలహాలు, సూచనలు తప్పనిసరిగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టరు కోరారు.అనంతరంఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుల అనుభవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు మదన్ మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, ఉప్పల్ తహసీల్దారు వాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమం......





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే,16 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

జాతీయ డెంగ్యూ దినం, 16 మే 2025 జిల్లా స్థాయి కార్యక్రమం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అల్వాల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తేదీ 16 నాడు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరి పాల్గొని మాట్లాడుతూ, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి, ముఖ్యంగా ఏడీస్ ఈజిప్టై దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే , దోమల పెరుగుదలను నియంత్రించేందుకు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనల సమయంలో దోమల లార్వాలను నిర్మూలించే పద్ధతులు ( ఏ ఎల్ ఓ యాక్టివిటీస్)ను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎన్సివిబిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై. శ్రీదేవి మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను, ముఖ్యంగా డెంగ్యూను అరికట్టేందుకు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ స్థాయిలో చురుకుగా పనిచేయాలని తెలిపారు. దోమల లార్వాలు పెరగకుండా, అవి దోమలుగా మారకముందే నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేత మాట్లాడుతూ.., డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖాన లేదా బస్తీ దవాఖానలకు వెళ్లి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన మందులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్, మల్కాజిగిరి జిహెచ్ఎంసి సీనియర్ ఎంటమాలజీ అధికారి శ్రీ వెంకటేశ్వర్ డివిజన్ సబ్ యూనిట్ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు, కీసర డివిజన్ సబ్ యూనిట్ అధికారి శ్రీ కె. వినోద్ కుమార్, జిల్లా కళాజాత బృందం, హెల్త్ సూపర్వైజర్లు శ్రీ టి. గొంగడయ్య, శ్రీమతి అరుణ, శ్రీ జంగయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.


## కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ మే 20న జాతీయ సమ్మె. విజయవంతం చేయండి.

### పుంజనూర్ ఆంజనేయులు సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నా బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు నిరసనగా మే 20న జాతీయ సమ్మె కార్మిక, కర్షక స్వతంత్ర సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, కు పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు తెలిపారు . శుక్రవారం రోజు మాగనూరు మండల కేంద్రంలో సమ్మె పోస్టర్ కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు సవరించి, కొన్నిటిని రద్దుచేసి యజమానులకు అనుకూలంగా తీసుకువస్తున్న నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని ఈ సమ్మె జరగనున్నదని తెలిపారు . దేశ సంపదను బడా కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తున్న విధానాన్ని నిరసిస్తూ సమ్మె జరుగునుందన్నారు. 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ, వీఓఏ, అంగన్వాడి ,ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులు క్షేత్ర సహాయకులు ,ఆర్ పి లు తదితర స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించాలని కార్మిక చట్టాలను వర్తింప చేయాలని అన్నారు . సంఘం పెట్టుకునే హక్కు సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాపాడాలని దేశ వ్యాప్తంగా ఉద్యోగ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నబోతున్నారని తెలిపారు. రైతు ఉద్యమానికి జడుసుకున్న కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొని దొంగ చాటున మళ్లీ అవే విధానలో అవలంబిస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని రోజుకులు 600 రూపాయలకు పెంచి సంవత్సరంలో 200 పనీ దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని రైతును సంపూర్ణ రుణ విముక్తిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో సిఐటియు సీనియర్ నాయకులు భరత్ కుమార్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్ ,వీ ఓ ఏ,ల మండల అధ్యక్షులు పుంజనూర్ బాబు డివైఎఫ్ఐ, జిల్లా అధ్యక్షులు కే నర్సింలు నాయకులు పి బాలు ,నరేష్ ,రాఘవేంద్ర ,రైతు సంఘం మండల నాయకులు వాకిటి వెంకటయ్య ఉల్లిగప్ప హనుమంతు ఖాసీం నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై కలెక్టర్లతోమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 16,నివాస్ న్యూస్ ప్రతినిధి:- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. యాసంగి లోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి 60.14 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ లక్ష్యం ఇప్పటికే 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసామన్నారు. 2023 రబీ సీజన్ లో మే15 నాటికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, ఈ రబీ సీజన్ లో అదే మే 15 నాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు ముందెన్నడూ లేని రీతిలోపెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలకు 8,348 కొనుగోలు కేంద్రాలు 2021-22 రబీ సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్ లో అధికంగా1,739 కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడంతో కొనుగోలు కేంద్రాల పెంపు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల అభీష్టానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని సూచించారు. రానున్న 10,12 రోజులు కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్ర స్థాయిలో లోపాలు గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, నిజానిజాలు ప్రజలకు బహిర్గతం చేసి రైతులకు భరోసా కల్పించడంలో కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం, ఇంఛార్జీ అదనపు కలెక్టరు హరిప్రియ, జిల్లా సివిల్ సప్లై జిఎం సుగుణబాయి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మరోజు వీరన్న 26 వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నివాళులు....



హనుమకొండ జిల్లా మే 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- కామ్రేడ్ మరోజూ వీరన్న 26 వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నివాళులు అర్పించి తదనంతరం సునీల్ నాయక్ ఎన్ హెచ్ పి ఎస్ మాట్లాడుతూ కులాలలో మార్పు వస్తేనే రాజ్యాధికారం వస్తుందని చెప్పిన మరోజూ యొక్క ఆలోచనలో బాగం నంగరాభేరీ ఎల్ హెచ్ పి ఎస్ ఎమ్మార్పీఎస్ తుడుందెబ్బ, బిసి సంఘాలు అని ఆయన చెప్పారు దాని పరిణామం మా తండాల్లో మా రాజ్యం , ఎస్ వర్గీకరణ , బిసి కుల గణన అని, తెలంగాణ సాధించడం అని చెప్పినారు. మేము ఎంత మంది మాకు అంతా వాటా, అని వీరన్న గారు 30 ఇయర్ కింద నే చెప్పడం జరిగింది. అలాంటి మహానుభావుడు ని తలుచు కావడం మహా భాగ్యం అని అనేక ప్రజా సంఘాలు కలసి నివాళులు అర్పించారు బానోతు సునీల్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్...

## ఉపాధ్యాయులు పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలి: డీఎస్పీ అబ్దుల్ రెహమాన్





నివాస న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి జిల్లా విద్యా శిక్షణా కేంద్రం కొత్తగూడెం నందు జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టం,బాలికల అక్రమ రవాణా మరియు సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులందరికీ డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నేరం చేయడమే కాకుండా, నేరాన్ని దాచిపెట్టడం కూడా నేరంగా పరిగణించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి పాఠశాల నుండి వెళ్లే వరకు కూడా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, తెలియని కాల్స్ కు సమాధానం ఇవ్వడం వల్ల అకౌంట్ హ్యాక్ అయి అందులో ఉన్న సొమ్ము మొత్తం చోరీకి గురవుతుందని,అందుకే అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ కానీ వీడియో కాల్స్ కు సమాధానం ఇవ్వవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్ కుమార్, ఒకటవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై విజయ,రిసోర్స్ పర్సన్లు సైదులు,మీరా హుస్సేన్, మురళి హరిబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి యోగా తరగతులు




నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేశారు.ఈ యోగా తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది,ఆర్మ్డ్ రిజర్వు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు మరియు సిబ్బంది శారీరక ధృఢత్వంతో పాటు,మానసికంగా కూడా ధృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. యోగా,ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొనవచ్చని కొత్తగూడెం డిఎస్పీ అన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్,శివప్రసాద్,ఆర్ఐలు లాల్ బాబు,మరియు సిబ్బంది హాజరయ్యారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి

గిద్దలూరు రూరల్ : నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు బత్తుల పద్మావతి గిద్దలూరు బాలసదన్, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం, సచివాలయాలు సందర్శించి తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. గిద్దలూరు టౌన్ గణేష్ నగర్ సచివాలయంలో ఆమె పిల్లల తల్లిదండ్రులు, ప్రజలు, ఐసిడిఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు బాలల కొన్ని సమస్య లనూ ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు బత్తుల పద్మావతి మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా బాలల హక్కులను పరిరక్షించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలాగా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండ తీవ్రత దృష్ట్యా సరైన సమయంలో పాలు గుడ్లు పిల్లలకు అందించాలని, బాల్యవివాహాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవా లని, పిల్లల్లో సృజనాత్మకత పెంచే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అనుసరించాలని, పదో తరగతి పాసైన పిల్లలందరూ కేజీబీవీ, గురుకుల, తదితర ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్కరూ పిల్లలు బడిబయట ఉండరాదని బాలల హక్కుల పరీక్షలను పెంచే విధంగా స్కూళ్లలో పిల్లలకు అడ్మిషన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఐసిడిఎస్ సిడిపిఓ బి జ్యోతి, సూపర్వైజర్లు ఎం వసంతకుమారి, దినేష్, డిసిపిఓ, నోడల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె తాత్కాలిక వాయిదా : సిఐటియు

చీమకుర్తి : కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన సమ్మెను జూలై 9కి వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కాలం సుబ్బారావు మాట్లాడారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె చేయాలని ముందుగా నిర్ణయించినట్లు తెలిపారు. దేశంలో ఏర్పడిన భౌతిక పరిస్థితుల కారణంగా కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. జూలై 9న సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్మిక వర్గాలు జులై 9న నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు .లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, శేఖర్రెడ్డి పాల్గొన్నారు.

## చలో ట్యాంక్‌బండ్' కార్యక్రమానికి కుల, మత, పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు......

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించనున్న 'చలో ట్యాంక్‌బండ్' కార్యక్రమానికి కుల, మత, పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాంపల్లి చౌరస్తా నుండి సాయంత్రం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భారత సైనికులు దేశం కోసం చేస్తున్న కృషిని యావత్ ప్రపంచం కొనియాడుతోందని, వారికి సంఘీభావంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయని, ఆయనకు మద్దతుగా ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కౌకుట్ల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశభక్తిని చాటే ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఈరోజే పుట్టిన ఒక శిశువు మృతదేహం లభ్యం.....



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జావార్ నగర్ పి ఎస్ మే, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:– మీడియా మిత్రులకు తెలియజేయునది ఏమనగా ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఈరోజే పుట్టిన ఒక శిశువు మృతదేహం చనిపోయి ఉన్నాడని ఏరియాలో ఉన్న పెట్రోల్ కార్ కి స్థానికులు సమాచారం అందించగా అక్కడికి ఏరియాలో ఉన్న పెట్రో కార్ వెళ్లి విచారించగా అక్కడ ఈరోజే పుట్టినటువంటి ఒక మగ పిల్లవాడు మెడకు బొడ్డుతాడు చుట్టి ఉండి చనిపోయి ఉన్నాడు. వెంటనే అట్టి బాబుని 108 అంబులెన్స్ ని పిలిచి చూపించగా చనిపోయి నారు అని తెలిపినారు వెంటనే అంబులెన్స్ లో అట్టి మగ శిశు వును గాంధీ హాస్పిటల్ మార్చురీ కి తరలించడం జరిగింది. కావున ఇట్టి విషయంపై ఏరియాలో ఉన్న పెట్రోల్ కారు 1సిబ్బంది ద్వారా ఫిర్యాదు స్వీకరించి కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## విద్యార్థుల భవిష్యత్తుకంటే అందాల భామలపై ఎక్కువ శ్రద్ధ: కునుసోతు మురళి నాయక్



హనుమకొండ జిల్లా మే 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ: "విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు బకాయిలు ఇవ్వకుండా, అందాల భామల పోటీలకు 35 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రాధాన్యతలే తప్పుగా ఉన్నాయి," అని సేవాలాల్ సేన హనుమకొండ మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ విమర్శించారు. అధికారికంగా ఆయన ఇలా వ్యాఖ్యానించారు: "తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం లేదంటూ ప్రతీరోజూ విలాపించే రేవంత్ రెడ్డి, అందాల పోటీల విందు ఖర్చులకు మాత్రం కళ్లముందు డబ్బు వెదజల్లుతున్నారు. ఇది విద్యార్థులపై, అన్నదాతలపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం." అలాగే, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలిపారు: "ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. లేకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం." "విద్యార్థులు ఉన్నత విద్య పొందే హక్కు కోసం మేము వెనకడుగు వేయం," అని స్పష్టం చేశారు కునుసోతు మురళి నాయక్.

## ట్రైబల్ జర్నలిస్టు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి....




**హనుమకొండ జిల్లా మే 16 నివాస్ న్యూస్ ప్రతినిది:–** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ ఈరోజు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభ పోస్టర్ను విడుదల చేశారు. ఈనెల 30న జరిగే రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ కోరారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదానందం, కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు శ్యామ్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ లావుడియా రాజు నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులు హన్మకొండ అధ్యక్షులు హుస్సేన్ నాయక్, హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్ నాయక్,రాష్ట్ర మహిళ కన్వీనర్ భుక్యా సునీత, కోశాధికారి సిద్దు నాయక్, రాష్ట్ర కమిటీ మెంబర్ లావుడియా రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, విజయ్ మాలోత్, అజ్మీర వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణపేట జిల్లాలో జోరుగా ఎర్ర మట్టి దందా.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లాలో పలు మండలాల్లో జోరుగా ఎర్రమట్టి దందా కొనసాగుతుంది అధికారులు అండతో కొందరు తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా మార్చుకుంటున్నారని ఆరోపాలున్నాయి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమి అనకపోవడంతో ధన్వాడ మరికల్ నారాయణపేట దామరగిద్ద కోస్గి. మండలాల్లో గుట్టలు. మాయం చేస్తున్నారు వ్యాపారులు. ఎర్ర మట్టి అమ్ముకొని రూపాయలు లక్షలు కళ్ళ.చేస్తున్నారు వారిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పుల్ మామిడి టూ జక్లేర్ సరైన రోడ్డు వసతులు లేక ఇబ్బంది పడుతున్న వాహనదారులు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పుల్ మామిడి జక్లేర్ వచ్చే పోయే రహదారి చాలా ఇబ్బందికరంగా ఉందని తొందరగా అధికారులు రోడ్డు మారమత్తులు పనులు చేపట్టాలని వాహనా దారులు. కోరుకుంటున్నారు. రహదారి కాంకర రోడ్డు ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నమని వాహనదారులు వాపోతున్నారు వెళ్లే మార్గంలో చెరువు కట్ట పైన బీట్ రోడ్డు వెయ్యాలని ప్రయాణికులు కోరుతున్నారు సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## దేశ భద్రతే లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే16**

ఈ ఏడాది జనవరిలో 100 వ రాకెట్ ప్రయోగాల మైలురాయిని అందుకున్న ఇస్రో తరువాత రాకెట్ లాంచ్ కు సిద్ధమవుతుంది ఈనెల 18 ఆదివారం శ్రీహరికోటలోని షార్ నుంచి సీఎస్ఎల్ వీ సీ 61ను ప్రయోగించునుండగా. ఇది ఇస్రోకు 101వ రాకెట్ ప్రయోగం కానుంది. దీని ద్వారా భూ పరిశోధన ఉపగ్రహం రీశాట్ 18 ను కక్ష్యలోకి ప్రవేశ పెట్టనున్నా రు. శనివారం ఉదయం 7:59 గంటలకు ఈ మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభం కానుంది.. నిరంతరంగా 22 గంటల పాటు కొనసాగిన తర్వాత ఆదివారం ఉదయం 5:59 గంటలకు రాకెట్ నింగులోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఇస్రో చైర్మన్ నారాయణన్ గురువారం సాయంత్రమే షార్ కు చేరుకున్నారు. ఈ సారి నింగిలోకి ఎన్వీఎస్ 02 శాటిలైట్ వెళ్లనుంది. ఇది నావిక్ రెండో సిరీస్‌కి సంబంధించినది. ఇది ఇచ్చే సమాచారం.. మ్యాప్‌లకు బాగా ఉపయోగపడు తుంది. భూమి, ఆకాశం, నీటిపై ప్రయాణాలకు ఈ శాటిలైట్ దారి చూపిస్తుంది. ఇది మొత్తం 2,250 కేజీల బరువు ఉన్న శాటిలైట్. ఇది భూ కక్ష్యా మార్గంలోకి వెళ్లాక.. జీపీఎస్ సేవల్ని అందిస్తుంది.

## వేతనం సమయానికి రాక. ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డు ఆత్మహత్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16**

హైదరాబాద్ – రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోవర్ధన్ అనే హెూంగార్డు ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్తాపంతో ఆత్మహత్య అయితే గోవర్ధన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కూతురికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో వైద్యం చేయిస్తున్నాడు.. కాని జీతం సమయానికి రాక, కూతురుకు వైద్యం చేయించలేక అవస్థలు పడుతున్న హెూంగార్డు గోవర్ధన్ఈ క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఫ్యానుకు ఉరేసుకున్న గోవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## శ్రావణికి తపాలా ఉద్యోగుల ఘన సన్మానం





సంగారెడ్డి,మే 16, నివాస్ న్యూస్...పోస్టల్ డివిజన్ ఆఫీస్ లో అకౌంటెంట్ (ఓ ఏ) గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి శ్రావణి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏ ఏ వో ) గా పదోన్నతి పొందడం చాలా ఆనందంగా ఉందని పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోస్టల్ డివిజన్ ఆఫీస్ లో పోస్టల్ ఉద్యోగి శ్రావణి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోస్టల్ ఎస్పీ

ఎల్ వి మురళి కుమార్ మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా సంగారెడ్డి డివిజన్ నుండి ఏ ఏ ఓ గా ఒక మహిళా ఉద్యోగి పదోన్నతి పొందడం డివిజన్ కు గర్వకారణమని తెలిపారు. అలాగే సంగారెడ్డి డివిజన్ లో గత 15 సంవత్సరాలుగా ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కష్ట పడి చదివితే దేనినైనా సాధించవచ్చని ఆమె నిరూపించారని పేర్కొన్నారు. చిన్న వయస్సు లోనే అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా ప్రమోషన్ పొందడం అభినందనీయమని పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ అన్నారు.

పదోన్నతి పొందిన పోస్టల్ మహిళా ఉద్యోగి శ్రావణి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా రాత్రింబవళ్లు కష్టపడినట్లు తెలిపారు. అందరి సహకారంతో సంగారెడ్డి డివిజన్ లో 15 సంవత్సరాలు పనిచేసినట్లు చెప్పారు. పదోన్నతి పై దూర ప్రాంత మైన ఒడిస్సా సర్కిల్ వెళ్ళడం కొంచెం కష్టమైన తప్పదని అన్నారు. అందరినీ విడిచి వెళ్ళడం చాలా బాధగా వుందని తెలిపారు. వీడ్కోలు సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ఆమె ధన్యవాదాలు తెలిపారు.

పోస్టల్ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది ఒడిస్సా సర్కిల్ కు బదిలీపై వెళ్తున్న క్రమంలో శ్రావణి నీ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తపాలా ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపి ఆమెను అభినందించారు.ఆమెను పూలమాల, శాలువా, బహుమతులతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ లు పరమేశ్వర్, సుభాష్,

సబ్ పోస్ట్ మాస్టర్ లు, పోస్టల్ అసిస్టెంట్ లు, మెయిల్ ఓవర్ సీర్ లు అశోక్, హరి సింగ్ , పోస్ట్ మ్యాన్ లు, రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్ శర్మ, విజయకుమార్ , వినోద్, నాగరాజు, శశిధర్, సురేష్, అయ్యాల శంకర్, శ్రీనివాస్ ,రాజేందర్ రెడ్డి, మహిళా తపాలా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాన్స్ చేస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి?


**అమరావతి నివాస్ న్యూస్ మే 16**



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం బాసూరు గ్రామంలో ఓ పెళ్లివేడుకలో విషాదం నెలకొంది. పెళ్లి ఊరేగింపులో స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేస్తుండగా హార్ట్ స్ట్రోక్ రావడంతో సుంకరి బంగారు నాయుడు అనే 38 ఏళ్ల వ్యక్తి ఒక్కసా రిగా కుప్పకూలిపోయాడు. గురువారం రాత్రి జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు బంగారు నాయుడు పెయింటింగ్ మేస్త్రిగా జీవనం కొనసాగిస్తూ విద్యాకమిటి చైర్మన్‌గా, గ్రామ యువజన సంఘం అధ్యక్షుడిగాను కొనసాగుతున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పక్కింట్లో బంధువుల కుర్రాడి పెళ్లికి అంతా తానై నిలిచాడు బంగారు నాయుడు. గురువారం రాత్రి దగ్గరుండి డిజె సౌండ్ల మధ్య ఊరేగింపును నిర్వహించాడు. ఊరేగింపు చివరికి వచ్చిన సమయంలో సరదాగా స్నేహితులతో కలిసి తానూ స్టెప్పులేసాడు. అలా స్టెప్పులు వేస్తుండగానే గ్రామస్తుల కళ్లముందు కుప్పకూలిపోయాడు. మొదట తూలి పడిపోయాడని అతనితో కలిసి డ్యాన్స్ చేసిన స్నేహితులు భావించారు. కిందపడిన వ్యక్తిని పైకి లేపే క్రమంలో బంగారు నాయు డు నుంచి ఎటువంటి ప్రతిస్పందన లేకపోవడంతో ఒక్కసారి గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. డీ.జే.ల చప్పుడు, సరిపడ నిద్ర లేక అప్పటికే బాగా అలసటగా ఉన్న బంగారు నాయుడు ఒక్కసారిగా హార్ట్ ఎటాక్‌తో చనిపోయాడు. వెంటనే హాస్పిటల్ కి తరలించిన ప్పటికి అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## ప్రేమ పేరుతో మైనర్‌ను ట్రాప్ చేసిన యువకుడు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16**



అక్కను ట్రాప్ చేసి చెల్లిని కూడా తీసుకురావాలని బలవంత పెట్టిన యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాధితురాలు రాచకొండ పోలిస్ కమీషనర్ రేట్ ఘట్కేసర్‌లో ఘటన అక్క, చెల్లె ఇద్దరినీ ప్రేమ పేరుతో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన అవినాష్ రెడ్డి ఇన్‌స్టాగ్రాంలో పరిచయమై.. ఫొటోలు, వీడియోలు దిగి చివరకు తనకు ప్రియురాలి చెల్లెలు తనకు కావాలంటూ అక్కను బ్లాక్ మెయిల్ చేసిన అవినాష్ ఫోటోలు వీడియోలు చూపించి బెదిరింపులకు పాల్పడి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకొని వస్తే ఫోటోలు, వీడియోలు డిలీట్ చేస్తానని చెప్పిన అవినాష్ రెడ్డి తప్పనిసరి పరిస్థితిలో తీసుకెళ్లి ఇచ్చిన అక్క ప్రియురాలితో చివరకు చెల్లెను తీసుకరమ్మని చెప్పడంతో ఏం చేయాలో తెలియక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మైనర్ మైనర్‌ల తండ్రి పిర్యాదుతో కేసు నమోదు చేసిన ఘట్కేసర్ పోలీసులు

## ఆడపిల్ల పుట్టిందని పసికందు గొంతు కోసి హత్య చేసిన తండ్రి

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



మే 16 హైదరాబాద్ గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాల్ నుండి వచ్చి ఒక అపార్టుమెంటులో వాచ్ మెన్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న జగత్ విశ్వకర్మ, గౌరీ అనే దంపతులు వీరికి ఒక కొడుకు, కూతురు ఉండగా, అనారోగ్యంతో కొడుకు మృతి 14 రోజుల క్రితం గౌరీకి ఆడపిల్ల జన్మించగా, ఆడపిల్ల పుట్టిందనే కోపంతో తల్లి పొత్తిళ్ళలో నిద్రిస్తున్న పసికందును బయటకు తీసుకువెళ్లి కత్తితో గొంతుకోసి మృతదేహాన్ని గోనె సంచిలో చుట్టి పెట్టిన తండ్రి ఒక గంట తరువాత నిద్ర లేచిన గౌరి పాప ఎక్కడని నిలదీయగా, చంపేసి గోనె సంచిలో పెట్టానని చెప్పిన జగత్ దీంతో గౌరీ సమీపంలో ఉన్న పరిచయస్తులకు సమాచారం ఇచ్చేందుకు బయటకు వెళ్లిన సమయంలో, మృతదేహాన్ని చెత్తకుప్పలో పడేసిన తండ్రి గౌరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, జగత్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు


## నగరాల హోటల్స్ తనిఖీ చేయగా బయటపడ్డ నమ్మలేని నిజాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16

హైదరబాద్ కరీంనగర్ నిజామాబాదు వివిధ నగరాల్లో హోటల్లో అధికారులు తనికి చేయగా నమ్మలేని నిజాలు బయటపడ్డవి కుక్కలను కోసి బిర్యానీ తాయారు చేస్తున్న కొన్ని హోటల్ అందులో ముఖ్యమైనవి ముస్లిం హోటల్లో ఇలాంటి దుర్మార్గానికి పాటుపడుతున్నారు ఆయిల్, డాల్డాకు బదులుగా జంతువుల ఎముకల నుండి తీసిన ఆయిల్ ను వాడుతున్నారు దయచేసి ఈ విషయాన్ని అందరికి తెలిసేవరకు షేర్ చేయండి

## హైదరాబాద్‌లో కిలేడీలతో జాగ్రత్త



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16

ఒంటరిగా ఉన్నట్లు నటిస్తూ వాహనదారులను లిఫ్ట్ అడిగి పర్సు, ఫోన్ కొట్టేస్తున్న కిలేడీలు దొరికితే వేధింపుల కేసు పెడుతామని బెదిరిస్తున్న కొందరు.. మరి కొందరేమో చాటింగ్ పేరిట దగ్గరై చివరకు బ్లాక్‌మెయిల్ చేస్తున్న కిలేడీలు పోలీసులను సైతం వదలకుండా సికింద్రాబాద్‌లో ఓ కానిస్టేబుల్ నుంచి రూ.లక్ష కొట్టేసిన యువతి మరొకరిని మోసం చేయబోయి పోలీసుల వలకు చిక్కిన యువతి

## సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై అధికారులతో మంత్రి డోలా సమీక్ష



అమరావతి నివాస్ న్యూస్ మే 16

సదరం సర్టిఫికెట్లు, పి ఎం జె వై వందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చ గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ కి చర్యలు స్లాట్ బుకింగ్ రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలి 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ పీఎంజేవైవందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయ స్వామి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

## తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు అభినందనలు.

దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. భారత్ అభివృద్ధి తట్టుకోలేక శత్రుదేశం అనేక దాడులు చేసింది.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 16

భారత్ అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోయింది. భారత్ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. దేశం కోసం ఒక్కటవుతాం అని ప్రజలంతా స్పష్టం చేశారు. దేశభక్తి అంటే ఏమిటో మురళీ నాయక్ చేసి చూపించారు. ఇలాంటి సమయంలో మోదీకి అండగా ఉంటాం ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,ఎంపీ పురందేశ్వరి కూటమి, మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జాతీయ జెండాతో సైనికులకు సంఘీభావం తెలిపార

## తెలంగాణలో మరో 5 రోజులు వర్షాలు12 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

హైదరాబాద్ నివాస్ న్యూస్




మే 16 తెలంగాణలో మరో ఐదు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని హైదరదాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు పడతాయని తెలిపింది. మే 15న,మే 16న తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలతో పాటు అక్కడక్కడ భారీ వర్షాలు పడనున్నాయి. ఉరుములు మెరుపులు, ఈదురు గాలులు అధికంగా ఉండడంతో పాటు అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈరోజు ఈదురుగాలులు, వర్షాలు కురిసే ప్రభావంతో పశ్చిమ, పలు దక్షిణ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్స్ జారీ చేసింది వాతావరణ శాఖ. మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కొనసాగుతుందని వెల్లడించింది.

12 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్.. 21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్. ఈ జిల్లాలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు , 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. రానున్న ఐదు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదుకానున్నాయి. ఈ రోజు నగరంలో ఈదురుగాలులు అధికంగా వీచే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నగరంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షం అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

హైదరాబాద్ లో ఇవాళ ( మే 15 ) ఉదయం వర్షం దంచికొట్టింది.. రెండు గంటల పాటు కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి.. ఆఫీసులకు వెళ్లే సమయం కావడంతో భారీగా ట్రాఫిక్ జాం అయ్యి జనం తీవ్ర ఇబ్బంది పడ్డారు.

## మారోజు వీరన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధిద్దాం: సాయిని నరేందర్ పిలుపు





హనుమకొండ ప్రతినిధి నివాస్ న్యూస్ మే 16

భారతదేశంలో స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచినా, మెజార్టీ ప్రజలు ఇంకా శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. దళిత- బహుజనులు రాజకీయ చైతన్యం కలిగి ఐక్యతగా ముందుకెళితే మాత్రమే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు.

వీరన్న వర్ధంతి సభలో ఉద్బోధన

హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన మారోజు వీరన్న 26వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సాయిని నరేందర్, కమ్యూనిస్టు ఉద్యమ నేత వీరన్న పోరాట స్ఫూర్తి నేటి బహుజన ఉద్యమాలకు ఎంతో అవసరమన్నారు. బ్రాహ్మణీయ భావజాలంతో వేల కులాలుగా విడగొట్టబడిన బహుజనులు దోపిడీకి గురవుతున్నారని, ఈ శక్తిని రాజకీయ శక్తిగా మార్చాల్సిన సమయం వచ్చిందన్నారు.

ప్రజల శ్రమను దోచుకుంటున్న రాజకీయాలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి ఉగ్రవాద రాజకీయాలపై తీవ్ర విమర్శలు చేశారు. మెజార్టీ బహుజనులను విడగొట్టి, దళితులపై, ఆదివాసులపై దాడులు చేసి శ్రమదోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టు ఉద్యమాల్లోని లోపాలను గుర్తించి ప్రజల మద్దతు పొందే ఉద్యమాలపై దృష్టి సారించాలని సూచించారు.

బహుజన రాజ్య స్థాపన కోసం పిలుపు

మహాత్మా జ్యోతిరావు పూలే, పెరియార్, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్‌ల కలల స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపించాల్సిన అవసరాన్ని నరేందర్ హైలైట్ చేశారు. జనగణనలో కులగణనను తప్పనిసరి చేసి, చట్టసభల్లో బహుజనులకు రాజకీయం ద్వారా హక్కులు కల్పించాలని, అభివృద్ధికి కార్యాచరణలు రూపొందించాలని డిమాండ్ చేశారు.

అభిప్రాయాల పరంపర

ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర నేతలు కూడా తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. బహుజనుల హక్కుల కోసం అందరూ కలసి ఉద్యమం చేయాలని, విభజన రాజకీయాలను త్రోసిపుచ్చాలని పిలుపునిచ్చారు.

ఉపస్థితుల వివరాలు

ఈ కార్యక్రమంలో తాడిశెట్టి క్రాంతి కుమార్, చిల్ల రాజేంద్రప్రసాద్, చాపర్తి కుమార్ గాడ్గే, నున్న అప్పారావు, కర్ర రాజిరెడ్డి, చీపురు ఓదయ్య, న్యాయవాదులు, ఇతర బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. బహుజనుల శ్రమ, హక్కులను గౌరవించే సమాజం ఏర్పడాలంటే, మారోజు వీరన్న వంటి ఉద్యమ నాయకుల స్ఫూర్తిని అవలంబించి, బహుజన రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉంది.

## అంగట్లో పై వేటు ఇంజనీరింగ్ విద్యా..!

**ఇష్టానుసారంగా ఇంజనీరింగ్ కోర్సుల ఫీజుల మోత.!**

**ఇంజనీరింగ్ విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ కళాశాలల దురాలోచనలు ప్రభుత్వంపై ఏఐఈజేయు ఆగ్రహం**

**విద్య అనేది సేవనా ..? వ్యాపారమా....?**

**చదువు హక్కు కాదు - చెల్లించగలిగిన వాడికే అధికారం అనేలా మారుతోందా?**

హైదరాబాద్ ప్రతినిధి, మే 15 (నివాస్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యను వ్యాపార సాధనంగా మార్చి, లక్షలాది రూపాయల ఫీజులతో మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్న పరిస్థితిపై అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ (ఏఐఈజెయు) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

" ఇంజనీరింగ్ విద్య కాదు, పారిశ్రామిక శాఖలు లాగా మారాయి!"

రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మాట్లాడుతూ.. !

"విద్య అనేది అమ్మకానికి పెట్టే వస్తువు కాదు, అది శిశువు భవిష్యత్తుకు పునాదిగా నిలిచే పవిత్ర త్యాగ క్షేత్రం" అన్నారు.

వెన్నుదన్నుగా నిలవాల్సిన విద్యా వ్యవస్థ, కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్య కోటాలో సీట్లు అమ్మకానికి పెట్టి, డొనేషన్ పేరుతో లక్షల రూపాయల బడ్జెట్‌ను తల్లిదండ్రులపై మోపుతోంది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న కోర్సుల్లో డబ్బున్నవారికే ప్రవేశం లభిస్తుండగా, మెరిట్ విద్యార్థులు వెలివేయబడుతున్నారని విమర్శించారు.

"నియంత్రణలేని విద్య – నాశనానికి మార్గం"

టి జి-ఎఫ్ ఆర్ సి.కి కొంతమంది కళాశాలలు బి.టెక్ ఫీజును 50 శాతం పైగా పెంచే ప్రతిపాదనలు పంపడం దారుణమని, ఇటువంటి దోపిడీకి అడ్డుకట్ట వేసేలా రాష్ట్ర ఉన్నత విద్యామండలి, టి జి-ఎఫ్ ఆర్ సి.తక్షణమే ప్రతిపాదనలను తిరస్కరించాలని ఏఐఈజెయు డిమాండ్ చేసింది.

అధికారులనూ మోసం చేస్తున్న విద్యా సంస్థలు!

తనిఖీల సమయంలో మాత్రమే అర్హతలున్న అధ్యాపకులను తాత్కాలికంగా నియమించి, మిగిలిన కాలంలో నిబంధనలకు విరుద్ధంగా తక్కువ అర్హతలతో విద్యను నడిపిస్తున్నాయని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా వసతులు లేని చూపి చేతివాటంతో వస్తులు ఉన్నట్టు చూపిచ్చుకుంటున్న విషయం అందరికి తెలిసిందే.

"విద్య బడ్జెట్ కాదు, అభివృద్ధి గమ్యం కావాలి"

ఒకే రాష్ట్రం – ఒకే ఫీజు విధానం తీసుకురావాలి!


విద్య అందరికీ అందుబాటులో ఉండాలంటే, ప్రభుత్వం వెంటనే విద్యా నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని,

ప్రైవేట్ కళాశాలల ఫీజులపై ఒకే ఫీజు విధానం అమలు చేయాలని చుంచు కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

"ఇది పేదలకు తలపెట్టే చదువు కాదు అనే భయాన్ని తొలగించాలి!"

ఏఐఈ జే యూ ప్రభుత్వాన్ని హెచ్చరించింది:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ తక్షణమే స్పందించిటి జి-ఎఫ్ ఆర్ సి.ప్రతిపాదనలను తిరస్కరించాలని, కళాశాలల అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.



" కాయ కష్టం చేసి ఆ పైసతో అంగట్లో చదువుకుంటున్నారు..! చదువు అనేది ఒక విలువైన వస్తువు మాదిరిగా మారిపోయింది . విద్య అనేది ఒక ప్రాథమిక హక్కు అనే విషయాన్ని ప్రభుత్వాలు మర్చిపోయాయి – చుంచు కుమార్

విద్యను అమ్ముకునేవాన్ని ఈ సమాజం ఏమని పిలవాలి .

ఇంజనీరింగ్ విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నాలు దారుణం – ఏ ఐ ఈ జె యు

ఫీజు పెంపుల పేరుతో లక్షల రూపాయల దోపిడీ

మెరిట్ విద్యార్థులకంటే డబ్బున్నవారికి ప్రాధాన్యం

విద్య నిబంధనలను ఎత్తివేస్తున్న ప్రైవేట్ కళాశాలలు

ఒకే రాష్ట్రం – ఒకే ఫీజు విధానం కోసం చట్టబద్ధ చర్యల డిమాండ్

## శుక్రవారంరోజు చాలా మంది బంగ్లాదేశ్ ముస్లింలు త్రిపురలోకి చొరబడటానికి ప్రయత్నించారు.







హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16

త్రిపుర గిరిజనులు వారిపై విల్లు మరియు బాణాలతో దాడి చేశారు. 50 మందికి పైగా బంగ్లాదేశీయులు తీవ్రంగా గాయపడ్డారు, కొంతమందికి కడుపులో బాణం దించారు , కొంతమందికి గువ్వలో బాణం దించారు , కొంతమందికి వృషణాలలో బాణం దించారు మరియు కొంతమందికి మెడపై బాణం దించారు. ఆపరేషన్ సింధూర్ లాగా పర్ఫెక్ట్ గా బంగ్లాదేశి జిహాదిలని బాణాలతో గురిపెట్టి బాణం దించారు మన త్రిపుర సోదరులు. అయుధాలు పట్టండి ముస్లిం జనాభా పలయనం పక్కాగా చేస్తారు ఆకడి నుండి

## త్వరలో హంద్రీ-నీవా పనులు పూర్తి చేస్తాం

కురబలకోట(మదనపల్లె అర్బన్) రాయలసీమను రతనాలసీమగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం తంబళ్ళపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, దొమ్మనబావి వద్ద హంద్రీ-నీవా పనులను మంత్రి పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నీటి పారుదల శాఖ అధికారులు, ఇంజినీర్లు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు, పలువురు టిడిపి నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం హంద్రీ-నీవా పనులను పరిశీలించి భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి వీటన్నిటిని అధిగమించి హంద్రీ-నీవా కాలువను పూర్తిస్థాయిలో పారించి ప్రజలకు తాగునీరు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో కలిసి దొమ్మనబావి వద్ద ఉన్న హంద్రీ నీవా ప్రాజెక్టును పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## రైతులకు సీఎం రేవంత్ భరోస



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16 తెలంగాణ : ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు సీఎం రేవంత్ భరోసానిచ్చారు. రాష్ట్రంలో వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను గమనించాలని చెప్పారు. సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దన్నారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్‌ను పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.

# కాల్వ గట్లపై తాత్కాక వంతెన నిర్మించాలి - దేవాదుల



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణ మూర్తి కార్యలయ సమావేశంలో మాట్లడుతు అమలాపురం ఇటీవల ఇదరపల్లివంతెన పునర్నిర్మాణం కారణంగా ప్రయాణికులు, నగర పౌరులు సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఈదరపల్లి వంతెనగల హౌసింగ్ బోర్డు, ఈదరపల్లి వంతెన దిగువ గల బండారులంక వంతెన ఇరుకుగా ఉండుట వలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతొందని, వర్షాకాలం ఎర్ర కంకర వలనరోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నదని, చిన్న వంతెన గల విశ్వరూప్ రోడ్ సావరం కబేల బైపాస్ కి వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నదని, మార్గాలు చూపించేరే గాని సరైన రోడ్లు లేక పౌరు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, నూతన వంతెన నిర్మాణం కారణంగా పట్నంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగినదని అధికారులు, పాలకులు,ఆర్ అండ్ బి,నిర్లక్ష్య వైఖరి వలన సమస్యలు పెరుగుతున్నాయని,పలు సమస్యలపై రాష్ట్రఅధ్యక్షులు దేవాదులసూర్యనారాయణ మూర్తి తీవ్ర ఆవేదన వ్యక్తపరిచినారు, నేషనల్ గ్యాస్ యథార్ట్ వారు ఓఎన్జిసి ఈదరపల్లి వంతెన పూర్తి అయ్యేవరకు ఈదరపల్లి వంతెన కాలవగట్లపై తాత్కాలిక వంతెనలునిర్మించాలని పాలకులు అధికారులు వీటిపై శ్రద్ధవహించాలని డిమాండ్ చేశారు.

# భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగ యాత్ర.



వరదయ్యపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెంలో భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగ యాత్ర అద్భుతంగా నిర్వహించబడింది.స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో జరిగింది.ఈ యాత్ర దేశభక్తిని చాటిచెప్పే విధంగా సాగింది.విద్యార్థులు,యువత,పౌరులు పాల్గొని జాతీయ పతాకాలను ఊపుతూ దేశభక్తిని ప్రదర్శించారు."భారత్ మాతా కి జై", "వందే మాతరం",జై జవాన్ వంటి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు.ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ భారత సైన్యం పోషిస్తున్న పాత్రను ప్రశంసిస్తూ,దేశ రక్షణలో వారి త్యాగాలు మాటల్లో చెప్పలేనివని కొనియాడారు.యువతలో దేశభక్తి మంత్రమై ప్రతిధ్వనించేలా ఈ యాత్ర అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మురళీ,ఢిల్లీ ప్రకాష్,సూర్యనారాయణ,పి ఆనంద్,తడ శ్రీను,విజయకుమార్,వెంకటేష్,సుదర్శనంరెడ్డి,శ్రీధర్,చిరంజీవి, సాగర్,రమణయ్య,శ్రీను, అశోక్,రాజు,బేబీ స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ దేశ అత్యున్నత విజయం

## పలువురు మాజీ జవాన్లకు ఘన సన్మానం
## తిరంగ యాత్రలో పాల్గొన్న మంత్రి సుభాష్



అమలాపురం. కె. గంగవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం దేశ ఔన్నత్యానికి, దేశ సమగ్రతకు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం దేశ సుస్థిరతకు, ఐక్యతకు నిదర్శనం అని, ఆపరేషన్ సింధూర్ లో త్రివిధ దళాల శౌర్యం, ధైర్యం త్యాగాలకు అద్దం పడుతుందన్నారు. శుక్రవారం కె. గంగవరం మండలం ఎర్ర పోతవరం గ్రామంలో అమర జవాన్ లకు ఘన నివాళులు అర్పిస్తూ తిరంగ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహోరాత్రులు శ్రమిస్తున్న వీర జవాన్ల సేవలు అనితర సాధ్యం అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలుగా ఎంతో సాహసోపేతంగా త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహ స్వప్నంలా నిలిచిందన్నారు. కోట్లాదిమంది భారతీయులు సగర్వంగా తలపై ఎత్తుకొని భారత్ కు జేజేలు పలుకుతున్నారన్నారు. త్రివిధ దళాలకు అండగా నిలిచిన దేశ ప్రజలందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. తిరంగా యాత్రలో భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ అమర జవాన్లకు జోహార్లు అర్పించారు.ఈ తిరంగ యాత్రలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు అధికారులు,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. తొలుత భారత సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసి పదవి విరమణ పొందిన జవానులు లంక సత్యనారాయణ, కే. కృష్ణమూర్తి, ఏలూరి భద్ర రావు, టేకుమూడి నాగేశ్వరరావు లను మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పూలమాలలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

# పలు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



అమలాపురం/ కే గంగవరం నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం కే గంగవరం మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కే గంగవరం మండలంలోని గంగవరం గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దింశెట్టి వారి పాలెం , కోటిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి కోట , కోట గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాజువారి కోట , బట్లపాలిక గ్రామం నుండి కాపూరి వారిపేట రోడ్డు ,ఎర్రపోతవరం గ్రామం నుండి రాళ్లగుంట గ్రామం వరకు సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేసి ఫైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కూడా జరిగేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసు రత్నం, వాసంశెట్టి సత్యం,కే. గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, , ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు వినతిని అందచేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



రెంటచింతల నివాస్ న్యూస్ ప్రతినిధి : పల్నాట ఏకైక శైవక్షేత్రం కృష్ణానది ఒడ్డున గల సత్రశాల పుణ్యక్షేత్రం అభివృద్ధి ఆ ఆలయం ప్రాశస్త్యాన్ని గురించి సీఎం నారా చంద్రబాబునాయుడుకు తెలియచేయడం జరిగింద ని ఆగమ శాస్త్రం ప్రకారం పునర్నిర్మాణ పనులకు నిధులు కేటాయించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిని అందచేసినట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. 11వ శతాబ్దంలో నిర్మితమైన ఈ ఆలయం నేటికి చెక్కు చెదరలేదని ఆలయ మౌళిక స్వరూపానికి భంగం కలుగకుండా పనులు చేపడతామన్నారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూనే ప్రాచీన శిల్ప కళాఖండాలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా వ్యవహరిస్తామన్నారు. విశ్వామిత్రుడు తపస్సు చేసిన ప్రాంతంగా ఖ్యాతి గడించిన ఈ ప్రాంతం లో యథావాక్కుల అన్నమయ్య నడయాడి సర్వేశ్వర శతకాన్ని రచించిన విషయాన్ని ఆ వినతిలో పేర్కొన్నామన్నారు. 4 ఎకరాల 80 సెంట్లలో ఈ వున్న ఈ ఆలయ ప్రాంగణంలో 1.86 సెంట్లలో వివిధ రకాల ఉపాలయాలున్నాయని వీటన్నింటిని ఒకే వరుస క్రమంలో నిర్మించాలనేది ఆలోచనగా ఉందన్నారు. 1969 ఫిబ్రవరి 12న మందిరాన్ని కంచి స్వామి పునర్ నిర్మించి ఏకశిలా నంది విగ్రహాన్ని ప్రతిష్టించారన్నారు. మాడ వీధులు(స్వామి వారి ఊరేగింపు మార్గం) మూడు వైపులా మాత్రమే వుందని మరో వైపు ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి చిన్న ఆలయాలను తొలగించాల్సి ఉందన్నారు. సమృద్ధిగా కృష్ణా నది నీరు అందుబాటులో ఉండడం వలన టూరిజమ్ కేంద్రంగా తీర్చిది ద్దాల్సి ఉందన్నారు. పాత మెట్లు (136 మెట్లు) పుష్కర మెట్ల మధ్య చిట్టడ విని సుందరీకరణ చేయాల్సిన ఆవశ్యకతను సీఎంకు వివరించామన్నారు. ప్రభుత్వ చేయూతతో పాటు దాతలు సహకరిస్తే ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయొచ్చన్నారు. జంక్షన్ నుంచి సత్రశాల వరకు రోడ్డు విస్తరణకు రూ.21.60 కోట్లు విడుదలయ్యాయని టెండర్ల ప్రక్రియ పూరైతే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈయన వెంట టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య శ్రీనివాస్ తదితరులున్నారు.

# కొత్తపల్లిలో జాతీయ డెంగ్యూ దినోత్సవం





గోకవరం నివాస్ న్యూస్ ప్రతినిధి గోకవరం మండలంలోని కొత్తపల్లి పి. హెచ్. సి. నందు వైద్యాధికారి డా. నిఖిత ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్న జాగ్రత్త -పెద్ద రక్షణ అనే నినాదం తో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిత మాట్లాడుతూ డెంగ్యూ రాకుండా ఉండాలంటే మన పరిసరాల్లో నీటి నిల్వలు, మురికినీరు, ఉంచుకొని దోమలకు ఆవాసాలు కల్పించకూడదని ప్రతీ శుక్రవారం గృహాల బయట లోపల దోమలు చేరి గుడ్లు పెట్టకుండా పొడిగా ఉంచాలని, వ్యర్థపదార్థాలు ఇంటి ఆవాసాలలో విడిచిపెట్టుటవలన వాటిలో నీరుచేరి దోమలుగుడ్లు పెట్టి సంతానాన్ని అభివృద్ధి చేసుకొని వివిధ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటివి కలుగ జేస్తాయని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందించే డెంగ్యూ వ్యాధిని నిరోధించుటకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# “పైసా పెరిగితే - బంధాలు తగ్గిపోతున్నాయా...?”

## మానవ సంబంధాల్లో మమకారానికి బదులుగా పైసల లెక్కలు ! - చుంచు కుమార్

హైదరాబాద్ ప్రతినిధి - నివాస్ న్యూస్, మే 16:




“మానవ సంబంధాలన్నీ ఆర్థిక బంధాలే ” అనే మాట గతంలో ఓ భావోద్వేగపు వ్యాఖ్యగా కనిపించేది. కానీ ఇప్పుడు ఇది నిజంగా మారిపోయిన సమాజం యొక్క నీడలా నిలుస్తోంది. ఒకప్పుడు మనసుకు నచ్చిన వారితో ఏర్పడిన బంధాలు, ఇప్పుడు మన ఖాతాలో ఉన్న మొత్తాన్ని బట్టి కొలవబడుతున్నాయి. ఆపదలో ఉన్నవారికి మనసు నుంచి సహాయం చేయడం మానవతా ధర్మం. కానీ అదే సహాయం ఇప్పుడు మనల్ని తక్కువ చేస్తోంది. సహాయం చేసిన వ్యక్తిని “డబ్బుల కోసం అడిగేవాడు”, “తరచూ అవసరాలు చెప్పేవాడు” అంటూ నిందించడం, మానవ సంబంధాలను అపహాస్యంలోకి తీసుకెళ్తోంది.

ఉదాహరణ చూస్తే స్పష్టమవుతుంది

రమేష్ అనే యువకుడు, తన స్నేహితుడు విజయ్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని పదివేల రూపాయలు ఇచ్చాడు. తిరిగి ఇవ్వకపోయినా పర్వాలేదు అనుకున్నాడు. కానీ కొద్ది నెలల తర్వాత రమేష్ ఒక చిన్న సహాయం కోసం విజయ్‌ను అడిగాడు. విజయ్ మాత్రం “ఇప్పుడేం పరిస్థితి లేదు” అన్నాడేగానీ, ఆ తరువాత రమేష్ గురించి “తనకు లాభం ఉన్నప్పుడే దగ్గరవుతున్నాడు” అనే వాదనలు మొదలుపెట్టాడు. చివరికి రమేష్ స్నేహానికి ప్రతిఫలంగా అవమానం పొందాడు.

బంధాల స్థితిగతులు - అవసరం చుట్టూ తిరిగే లావాదేవీలు!

ఈ రోజు పెళ్లిళ్లు, స్నేహాలు, రక్త సంబంధాలన్నీ కూడా పైసలతో కొలవబడుతున్నాయి. ఒకరు ఆపదలో ఉన్నారంటే సహాయం చేయాలన్న మనసు కన్నా “ఇవ్వాల్సిన అవసరమా?” అనే లెక్కలు ముందస్తుగా వేయబడుతున్నాయి. ఈ తరహా ఆలోచనలతో బంధాలు బలపడతాయా?

సహాయం - హృదయపూర్వకంగా ఉండాలే కానీ, లాభనష్టాల లెక్కలతో కాదు!

మనసుతో చేసే సహాయాన్ని చిన్నచూపు చూడడం మానవతా విలువలనే దిగజార్చుతుంది. సహాయం చేసినవారికే చివరికి అవమానం ఎదురవడం, మానసికంగా తీవ్ర గాయంగా మారుతోంది.

బంధాన్ని పటిష్టం చేయాలంటే ప్రేమ అవసరం, డబ్బు కాదు. అవసరం తీరితే మరచిపోయే బంధాలు, నిజమైన బంధాలే కావు. అందుకే మనం ఎవరికి సహాయం చేస్తామో మన హృదయమే నిర్ణయించాలికానీ హుందాతనాన్ని కాపాడుకుంటూ, మన హృదయాన్ని తక్కువ చేసి పెట్టుకోవద్దు. మానవతా విలువలు నిలిపే బంధాలకే జీవితం లో అర్థం ఉంది.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కేంద్రానికి గుణపాఠం చెప్పాలి

## - చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షులు, అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 16



ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగబోయే సార్వత్రిక సమ్మెలో ఎన్‌హెచ్ ఎం అవుట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ కీలక ప్రకటన చేశారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం

చుంచు కుమార్ మాట్లాడుతూ “కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44 పురాతన కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది. ఇవి కార్మికులపై తీవ్ర ప్రభావం చూపే విధంగా ఉన్నాయి. వెంటనే వాటిని రద్దు చేయాలి,” అని డిమాండ్ చేశారు.

ఎన్ హెచ్ ఎం సిబ్బందికి న్యాయం చేయాలి

GO 510 వల్ల నష్టపోయిన ఉద్యోగులకు తక్షణమే కొత్త జీవో ద్వారా న్యాయం చేయాలని, వారి వేతనాలను సవరణ చేయాలని కోరారు.

2వ ఏఎన్ఎం లను కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయకుండా, రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలి అని స్పష్టం చేశారు.

ఇతర ప్రధాన డిమాండ్లు

పెండింగ్‌లో ఉన్న 7 నెలల పి ఆర్ సి బకాయిలు తక్షణమే చెల్లించాలి

4వ తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని కోరారు

బస్తీ దవాఖానల్లో 2018/2019లో నియమిత సపోర్టింగ్ స్టాఫ్‌ను ఏజెన్సీలకు అప్పజెప్పడాన్ని నిలిపివేసి, మళ్లీ కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ వంటి స్కీముల ద్వారా ప్రైవేటీకరణకు పాల్పడుతున్నదని ఆరోపించి, వెంటనే ఆ విధానాలను నిలిపివేయాలని అన్నారు

ఆయుష్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని,

ఎమ్ హెచ్ ఎస్ ఆర్ బి ద్వారా నిర్వహించిన ఫార్మసిస్టులు, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ల ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

ఆర్థిక శాఖ ఆమోదించిన పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు

ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి, ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని స్పష్టం చేశారు

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సేవలు అమోఘం, కానీ కేంద్రం నిర్లక్ష్యం

చుంచు కుమార్ మాట్లాడుతూ “ ఎన్ హెచ్ ఎం సిబ్బంది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య రంగాన్ని భుజాలపై మోస్తున్నారు. కరోనా వంటి సంక్షోభ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన వారిని ప్రభుత్వం విస్మరించకూడదు. వారు చేస్తోన్న సేవలకు తగిన గౌరవం ఇవ్వాలి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉద్యోగుల కోసం ప్రత్యేక జీవోలు, వేతన భద్రత ఏర్పాటు చేయాలి. ఉద్యోగులు కూడా ఆత్మగౌరవంతో జీవించగల పరిస్థితిని కల్పించాలి,” అన్నారు.

ఈ సమ్మె కేవలం వేతనాల కోసం మాత్రమే కాదు, ఉద్యోగ గౌరవం, జీవన భద్రత కోసం సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేయకపోతే, దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆరోగ్య సిబ్బంది కలిసికట్టుగా గుణపాఠం చెబుతారు. సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్న వారిని నిర్లక్ష్యం చేయడం, సమాజానికే పరోక్షంగా నష్టం చేయడమే అవుతుంది.

# నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: సీఎం



హైదరాబాద్ నివాస్ న్యూస్ 16నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: సీఎం తెలంగాణ వ్యవసాయశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,

సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. వానాకాలం పంటలకు సన్నద్ధమవ్వాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేశారు. నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

# డ్వాక్రా, ప్రభుత్వ పథకాల రుణాలకు కూడా సిబిల్: చీఫ్ విప్ జీవీ

## సహాయక సంఘాలు, యానిమేటర్లతో చీఫ్ విప్ జీవీ, మక్కెన సమావేశం







వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి  మారిన నిబంధనల్లో డ్వాక్రా రుణాలు మొదలు వివిధ ప్రభుత్వ పథకాల కింద ఇచ్చే రుణాలకు కూడా సిబిల్ స్కోర్ తప్పనిసరిగా మారిందని, ఆ విషయాన్ని ప్రజలందరు గమనించాలని విజ్ఞ ప్తి చేశారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రూ. 10 వేలు, 20వేల నుంచి లక్ష లు, కోట్ల రూపాయల రుణాలకు కూడా సిబిల్ బావున్నవారికే బ్యాంకులు అప్పులు ఇస్తాయని, ఆ విషయంలో అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. గొర్రెలు, మేకల పెంపకం రాయితీ రుణాలతో పాటు ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గారంటీ స్కీమ్ కింద ఇచ్చే అప్పులకి కూడా  సిబిల్ స్కోరు బావుండాలన్నారు. శుక్రవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలు, యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు. పీఎం అజయ్– ఉన్నతి పథకం కింద వినుకొండ నియోజకవర్గానికి చెందిన 13 మంది సభ్యులకు రూ.24.50 లక్షల విలువైన చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక సాధికారిత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా  బ్యాంకులు సిబిల్ రేటింగ్ అడుగుతున్నాయని గుర్తు చేశారు. ఆ విషయంలో అందరు అవగాహ నతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సిబిల్ స్కోర్ బాగో లేకుంటే ఎవరు సిఫార్సులు చేసినా బ్యాంకులు అప్పులు రావని గమనించాలన్నారు. అందుకే ప్రతిఒక్కరు సకాలంలో రుణాలు చెల్లిస్తూ సిబిల్ స్కోర్ కాపాడుకోవాలన్నారు. పీఎంఈజీపీ పథకం కింద వినుకొండకు 156 మంది కి అవకాశం ఇచ్చారని అధికారులు వాటికి సిబిల్ స్కోర్ ఉన్న వారినే వెతికి ఎంపిక చేయాలని... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల రుణాలు తీసుకోవడంలో వినుకొండ ను పల్నాడు జిల్లా, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఆ లక్ష్యం చేరు కున్నవారికి రూ.20వేల వరకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఇలా లోన్లు ఇప్పించడంలో, రుణాల రికవరిలో మొదటి స్థానంలో నిలిపిన వారికి మండలానికి ఇద్దరికి చొప్పున నగదు ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. ఇలా రుణాలు తీసుకుని  స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేవారు లాభసాటి, ఆధునిక వ్యాపారాలు ఎంచుకోవాలని సూచించారు.

# రహదారి భద్రత పై అవగాహన






అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి –రహదారి భద్రతపై అవగాహనలో భాగంగా రామచంద్రపురం వి.ఎస్. ఎమ్

కాలేజీ ప్రిన్సిపాల్, హెచ్ ఓ డీ లతో సమావేశం అయ్యి ఈ క్రింది ముఖ్య సూచనలు చేయుట జరిగినది. కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థుల జాబితా తయారుచేయాలి వీరిలో డ్రైవింగ్ లైసెన్స్ లు పొందని విద్యార్థులను గుర్తించి వారు లైసెన్స్ లు తీసుకునేలా ప్రోత్సహించాలి అదేవిధంగా వారి తల్లితండ్రులతో కూడా చర్చించాలి. శిరస్త్రాణం (హెల్మెట్) ధరించకుండా మోటార్ బైక్ లపై కళాశాలకు వచ్చే విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో వాహనాలు పార్కింగ్ చేయుటకు అనుమతి తిరస్కరించాలి అడ్మిషన్ సమయంలో సదరు విద్యార్థికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నదా లేదా అని సూచించే క్రొత్త నిబంధన ఏర్పాటు చేయాలి

సంఘానికి మూల స్తంభాలు,

దేశానికి పట్టుకొమ్మలు విద్యార్థులే అని, రోడ్డు ప్రమాదాల్లో ఒక్క విద్యార్థి ప్రాణంకూడా పోకుండా ఉండాలన్నదే రవాణాశాఖ ధ్యేయమని, రహదారి భద్రతలో కీలకపాత్ర తల్లితండ్రులదని విద్యార్థికి భోజన క్యారియర్ తో పాటూ హెల్మెట్ ని అందించే బాధ్యత  తల్లితండ్రులదే అని హెల్మెట్ ధరించే విధంగా అలవాటు చెయ్యాలని జిల్లా రవాణాధికారి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే  కోనసీమ జిల్లాలో 4 కాలేజీల విద్యార్థులపై రహదారి భద్రతా ఉల్లాంఘనలు క్రింద కేసులు నమోదు చేసి 79 మోటార్ బైక్స్ సీజ్ చేశామని ఈరోజు వి.ఎస్.ఎమ్ కాలేజీ విద్యార్థులపై రహదారి భద్రతా నియమాలను ఉల్ల0ఘన క్రింద కేసులు నమోదు చేసి 27 మోటార్ బైక్ లు సీజ్ చేశామని, కేవలం నిర్లక్ష్యం, అవగాహనా లోపం వలనే రోడ్డు ప్రమాదాల్లో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని రహదారి భద్రత విషయంలో ఉపేక్షించేది లేదని ఇకపై కఠినంగా వ్యవహారిస్తామని ప్రాణం కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా డీటిఓ తెలియజేశారు. ఈ దాడుల్లో మోటార్ వెహికల్స్ ఇన స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీ శ్రీదేవి, జిల్లాలోని కౌశిక్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మండపేట నివాస్ న్యూస్ ప్రతినిధి  ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలోఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండపేట నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ వేదిక ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, రామచంద్రపురం డిస్ట్రిబ్యూటరీ కమిటి



అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


# వివాహా వేడుకలో  రాజ్యసభ సభ్యులు  బీద మస్తాన్ రావు యాదవ్

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి విజయవాడలో జరిగిన అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్

సత్యవతి  కుమారుని వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను రాజ్యసభ సభ్యులు  బీద మస్తాన్ రావు , కనిగిరి మాజీ ఎవ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆశీర్వదించారు





# ప్లాప్ అవుతున్నా.. ఈ పాప స్టెప్పులకు కోట్లే!



2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. ఒకప్పటి మిస్ యూనివర్స్, బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశీ రౌతేలా చేసిన సినిమాలు తక్కువే అయిన పాపులారిటీ మాత్రం చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా కమర్షియల్ యాడ్స్, ఫోటోషూట్ లతో ఊర్వశీ దేశ వ్యాప్తంగా విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. అందుకే ఆమె కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే చేస్తోన్న హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో కూడా ఊర్వశీ హాట్ ఫేవరేట్ గా మారిపోయింది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీ సాంగ్ లో ఈ బ్యూటీ డాన్స్ చేసింది. ఆ సాంగ్ కోసం కోటికి పైగానే రెమ్యునరేషన్ ని ఊర్వశీ అందుకుందంట. తరువాత ఏజెంట్, పవన్ కళ్యాణ్ బ్రో, రామ్ పోతినేని స్కంద సినిమాలలో ఈ భామ ఐటెం సాంగ్స్ చేసింది. 2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది.  కోటి నుంచి రెండు కోట్ల మధ్యనే సినిమాకి ఆమె డిమాండ్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. అయిన కూడా టాలీవుడ్ దర్శక, నిర్మాతలు కచ్చితంగా తమ చిత్రాలలో ఐటెం సాంగ్స్ కి ఊర్వశీ అయితేనే బెటర్ అని అనుకుంటున్నారు. రెమ్యునరేషన్ ఎంతైనా చెల్లించి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ కారణంగా ఈ బ్యూటీకి పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి. హీరోయిన్స్ ఈ మధ్యకాలంలో ఐటెం సాంగ్స్ కి సిద్ధమైపోయారు.

# లక్షల్లో ఎగవేసారని శృంగార నటి లబోదిబో

హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. గాడ్ ఫాదర్ లేని చోట నటిగా ఎదగాలంటే చాలా వేధింపులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో తనకు అలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని ఈ నటి గతంలో వెల్లడించింది. కానీ తప్పదు.. కాలగమనంలో చాలా రాజీపడాల్సి వచ్చిందని అంగీకరించింది. ప్రతిభతో కొన్నేళ్ల పాటు నటనలో కొనసాగి చివరికి శృంగార సినిమాల్లోను నటించాల్సిన వచ్చింది. నిజానికి అందం, ప్రతిభ కంటే ఇండస్ట్రీలో తన స్థాయిని, స్థానాన్ని నిర్ధేశించే ఇంకా ఎన్నో విషయాలు ఉ ంటాయని ఈ నటి లైఫ్ నిరూపించింది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం ప్రస్తుతం సోషల్ మీడియాల్లో తన గోడు వెల్లబోసుకుంటున్న ఈ బ్యూటీ పేరు షెర్లిన్ చోప్రా. అందరికీ సుపరిచితమైన నటి. టాలీవుడ్ బ్లాక్ బస్టర్  తనదైన అందం, నట ప్రతిభతో కట్టి పడేసిన



షెర్లిన్ ఆ తర్వాత కెరీర్ స్ట్రగుల్ నుంచి బయటపడేందుకు చాలా సాహసాలు చేసింది. ముఖ్యంగా హిందీ సినీపరిశ్రమలో రాణించాలనే తన కలను నెరవేర్చుకోలేకపోయింది. ఇటీవల ఈ బ్యూటీ శృంగార చిత్రాలకు పరిమితమైంది. అయితే షెర్లిన్ తనకు జరిగిన ఒకానొక మోసం గురించి బహిరంగంగా వెల్లడించింది. తనతో మూడు శృంగార చిత్రాలు తీసి చెల్లించాల్సిన 48లక్షల పారితోషికాన్ని చిత్రనిర్మాత ఎగవేసాడని షెర్లిన్ ఆరోపించింది. అమ్మాయిలతో డర్టీ పని చేయమని బలవంతం చేసి, చివరికి డబ్బు ఎగవేసారని, నైతికత టాటాల్ని చూసి నేర్చుకోవాలని షెర్లిన్ వ్యాఖ్యానించింది. డబ్బు అడిగినందుకు బెదిరించారని కూడా వాపోయింది. టాటాలు నిజాయితీగా వ్యాపారం చేస్తారు. కానీ ఇక్కడ నిర్మాతలు కళాకారులను బెదిరిస్తారని అంది. పూర్తిగా తన బకాయి వసూలు చేసే వరకూ సదరు నిర్మాతను వదిలిపెట్టేది లేదని కూడా షెర్లిన్ వార్నింగ్ ఇచ్చింది. చెల్లించకుండా ఎగ్గొట్టిన పెండింగ్ పేమెంట్ 48 లక్షలు ఎలా అయినా వసూలు చేస్తానని షెర్లిన్ శపథం చేసింది. తనకు దుర్గామాత ఆశీస్సులు ఉన్నాయని కూడా ఈ సందర్భంగా తెలిపింది.

# జలకాలాటలో ప్రియాంక చోప్రా

ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది.  గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్‌కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడు కునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉ ంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. సీరియ ల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం తాజాగా హైదరా బాద్‌లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జల కన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్



ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్లుగా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది.

నివాస్ న్యూస్ సినిమా



# అన్వేషిజైన్ హాట్ ఇన్ బ్లాక్